క్లుప్తంగా

గుండ్లామూలలో ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవు

సిద్దవటం : మండలంలోని సిద్దవటం హైలెవల్ వంతెన సమీపాన ఉన్న గండ్లామూల వద్ద పెన్నానదిలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని తహసీల్దారు తిరుమల బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గుండ్లామూల గ్రామానికి వెళ్లే రహదారిలోని ఇరుగులమ్మ గుడి వెనుక ఉన్న పెన్నానదిలో నుంచి ఇసుకను తరలిస్తున్నారని పెన్నానదిలోకి వెళ్లకుండా రహదారికి పూర్తిగా అడ్డుకట్ట వేస్తామన్నారు. గురువారం ఉదయం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బండికనుమ రహదారి వద్ద అదుపులోకి తీసుకొని కడప తహసీల్దారుకు అప్పజెప్పామని ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మొక్కలు నాటుతున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

నందలూరు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని వాకర్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, ఎస్‌ఐ రామమోహన్ పేర్కొన్నారు. గురువారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదనపల్లి జిల్లా పరిషత్ మైదానం నందు హరిత గ్రామ సాధన ప్రక్రియలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచే క్రమంలో వృక్షో రక్షతి రక్షితః అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని హరిత గ్రామమే లక్ష్యంగా మొక్కలు నాటి సంరక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నందలూరు పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తనికంటి వెంకటనారాయణ, మోడపోతుల రాము, గంధం గంగాధర్, గురుప్రసాద్, మంటి మారయ్య, జంగంశెట్టి హరి, గంగనపల్లి శ్రీనివాసులు, జంగంశెట్టి చంద్ర, సుబ్బారెడ్డి, హేమంత్, సంతోష్, సురేంద్ర, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మకు అమావాస్య పూజలు



లక్కిరెడ్డిపల్లి : మండలంలోని మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లి సమీపంలో వెలసిన శ్రీ మారెమ్మ ఆలయంలో గురువారం అమావాస్య పూజలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అర్చకులు వెంకటనారాయణ శాస్త్రి అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామస్తులు అమావాస్య పూజలలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

నైతిక విలువలు ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తాయి



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మానవత సభ్యులు

రాయచోటి టౌన్ : నైతిక విలువలు ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తాయని మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, రాయచోటి అధ్యక్షులు అంకం జయచంద్రారెడ్డిలు అన్నారు. గురువారం రాయచోటి బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు – నైతిక విలువలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చాటిన వారికి ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవడంతో పాటు నైతిక విలువలను పాటించాలని చెప్పారు. తల్లిదండ్రుల తరువాత మీ ఉన్నతస్థితిని కోరుకొనేది ఉపాధ్యాయులే అన్నారు. ఏదైనా సమస్య వస్తే 112కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సైరా భాను, మానవత సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, ఆత్మీయ సహకార కమిటి చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి, సభ్యులు రామచంద్రారెడ్డి, బీపీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోనే కూటమిపై తీవ్ర వ్యతిరేకత

- హామీల అమలులో చంద్రబాబు విఫలం
- ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించి చైతన్యపరుద్దాం
- రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



చిట్వేలి: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు అర్బన్: కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొన్న శ్రేణులు

రైల్వేకోడూరు అర్బన్ : ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను, రెడ్‌బుక్ రాజ్యాంగ అరాచకాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యపరచాలని గురువారం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ సురేష్ బాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన పథకాలు, చెప్పని పథకాలు మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజలకు సంక్షేమం అంటే ఏంటో తెలియజేశారన్నారు. చంద్రబాబు ఏడాది పాలనలో సూపర్‌సిక్స్ పథకాలు, హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని తెలిపారు. అప్పటి ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడాను, బాబు చేసిన మోసాన్ని ప్రజలకు క్యూఆర్ కోడ్‌తో గుర్తు చేయాలని తెలిపారు. సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ అంటూ ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని పథకాలు ఎగ్గొట్టి పేదల జీవితాలకు గ్యారెంటీ లేకుండా చేసారని పేర్కొన్నారు.

తీరు మారకుంటే తీవ్ర పరిణామాలు

చంద్రబాబు, లోకేష్‌లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసి కేసులు పెట్టి హింసిస్తున్నారని, రేపు తమ ప్రభుత్వం వచ్చాక ప్రతి కార్యకర్త చేతిలో రెడ్‌బుక్ ఉంటుందనేది గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మీరు నేర్పిన విద్యను అమలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిన్నటి రోజు కోడూరు పార్టీ కార్యాలయ ప్రాంగణంలోకి జనసేన అల్లరిమూకలు బైకులు వేసుకొని రావడం రెచ్చగొట్టడమేనని తెలిపారు. ఇలాంటివి మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎలకచర్ల శివప్రసాద్‌రెడ్డి, సీహెచ్ రమేష్, అన్వర్‌బాషా, మారెళ్ల రాజేశ్వరి, భరత్‌కుమార్‌రెడ్డి, కొరెడ్డి సిద్దయ్య, నంద బాల, డీవీ రమణ, రత్తయ్య, ముద్దలూరు సుబ్బరామరాజు, బందారు మల్లి, ప్రతాప్‌రెడ్డి, శంకరయ్య, హరికృష్ణారెడ్డి, బుడుగు శివయ్య, సుబ్రమణ్యంరాజు, చంద్రశేఖర్, రామకృష్ణ, ఆర్వీ రమణ, డమ్ము రఘు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కూటమి వైఫల్యాలను ప్రతి గడపకు..

చిట్వేలి : బాబు చెప్పారంటే మోసం గ్యారెంటీ అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం కే.శే.లు చౌడవరం రఘురామిరెడ్డి గార్డెన్స్‌లో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది దేశంలో ఒక్క చంద్రబాబు మాత్రమే అని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ప్రమాదంలో పడ్డాయని, రెడ్‌బుక్ అమలు, పోలీసుల అండతో అరాచకాలు రోజురోజుకి పెరిగిపోయాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని వాపోయారు. మహిళలను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రతి గడపకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, ఎల్‌వీ మోహన్ రెడ్డి, సాయికిషోర్ రెడ్డి, ధ్వజారెడ్డి, ఎంపీపీ చంద్ర, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రెడ్డి, కృష్ణ, కనకరాజ, రాముడు, లింగం లక్ష్మీకర్, హజరత్ రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్, బాలు, చెంగల్ రాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి ప్రజలు మోసపోయారు



ఓబులవారిపల్లె: చంద్రబాబు మోసాలపై రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఓబులవారిపల్లె : ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం కొర్లకుంట గ్రామంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అధ్యక్షతన రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప మేయర్ సురేష్ బాబు, జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని సంతకం చేసి మేనిఫెస్టోను అందజేశారని, అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టో అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు మోసాలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు పంచాయతీ వారీగా కమిటీలు పార్టీ శ్రేణులు ఏర్పాటు చేయాలన్నారు. ఆకేపాటి అమర్నాథ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. వాలంటీర్లకు అధికారంలోకి రాగానే రూ.10 వేలు జీతం ఇస్తామని చెప్పి వారికి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. అనంతరం కడప మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ వైఎస్ జగన్ 2019 ఎన్నికల్లో గెలిచిన ఏడాది కాలంలోనే హామీలు అమలు చేసి మాటను నిలిబెట్టుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తూ పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అరాచక పాలన నడుస్తోందని, ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత మొదలైందన్నారు. మేనిఫెస్టో మోసాలను ప్రతి ఇంటికీ తెలియజేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ ఘన విజయం సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరు కృష్ణారెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్‌లు ఎస్‌పీ జైపాల్ రెడ్డి, పోలి పాపిరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, సుంకేసుల రఫీ, జరుగు నారాయణ రెడ్డి, నరేంద్ర వర్మ, ఆళ్ల ఈశ్వరయ్య, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, ఎంపీటీసీలు వత్తలూరు రోహిణీ కుమార్ రెడ్డి, పైడి గిరినాయుడు, రమేష్, దుర్గా ప్రసాద్, నరసింహులు, తల్లెం భరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, శిగమాల రామచంద్రారెడ్డి, అక్కిరెడ్డి మధురెడ్డి, ముక్కావెంకట సుబ్బారెడ్డి, వడ్డి చెంగల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కె.నారాయణ రెడ్డి, కె.శంకర్ రెడ్డి, ప్రతాప్, పసుపులేటి సుబ్బరాయుడు, కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అక్రమం

రాయచోటి : ఎంపీ పీవీ మిథున్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసును బనాయించి అరెస్టు చేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బండ్రేవ్ వెంకట రమణారెడ్డి తీవ్రంగా ఆరోపించారు. గురువారం రాయచోటిలో పత్రికలకు అందజేసిన ప్రకటనలో రాజంపేట ఎంపీని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని కక్ష సాధింపు రాజకీయాలకు కూటమి ప్రభుత్వం దిగజారిందన్నారు. మిథున్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను విని సహనంగా స్పందించే నాయకుడన్నారు. అలాంటి నేతను రాజకీయంగా ఎదుర్కోలేకే అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దారుణమన్నారు.

గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం



మాట్లాడుతున్న టంగుటూరి కృష్ణారెడ్డి

ఓబులవారిపల్లె : కూటమి పాలనలో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. అధికార పార్టీ వ్యవహరిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న చూసి ఓర్వలేని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేసి వైఎస్సార్‌సీపీ నేతలను వేధిస్తోందన్నారు. అందులో భాగంగానే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలనే కుటిల పన్నాగాన్ని రూపొందించిందన్నారు. ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలను ప్రజల్లో తీసుకెళ్తామన్నారు. అలానే కూటమి పాలనలో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందని బెల్ట్ షాపులు తీసుకొచ్చి పచ్చని పల్లెలను భ్రష్టుపట్టిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, యువ నాయకులు సానుగారి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌బుక్ రాజ్యాంగం ఎల్లకాలం సాగదు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్న విద్యార్థి విభాగం నాయకులు

రాజంపేట టౌన్ : నారా లోకేష్ సాగిస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగం ఎల్లకాలం సాగదని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్‌దాస్, రాష్ట్ర కార్యదర్శి షేక్ జుబేర్‌లు హెచ్చరించారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారంటూ గురువారం వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు సొంత జిల్లా చిత్తూరు అని, చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాదరణను చూసి చంద్రబాబు ఓర్వలేక మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయించారన్నారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని దుయ్యబట్టారు. మిథున్‌రెడ్డి ఓటమి ఎరుగకుండా వరుసగా విజయం సాధిస్తుండటం వల్లే చంద్రబాబు పెద్దిరెడ్డి కుటుంబంపై కక్ష కట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి జైళ్లకు పంపే కార్యక్రమానికి స్వస్తి చెప్పకుంటే విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్‌బుక్ రాజ్యాంగం నశించాలి, సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ప్రతినిధులు ఇర్ఫాన్, బాలరెడ్డి, హరికృష్ణ, సునీల్‌రెడ్డి, శివకుమార్‌రాజు, భరత్‌సింహారెడ్డి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరికి పూజలు



సంబేపల్లె : మండలంలోని దేవపట్ల గ్రామం సీఎం కొత్తపల్లెలో చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా రాజరాజేశ్వరి అమ్మవారికివిశేష పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారి అభిషేకాలు జరిపి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించి పూజలు చేయించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ఆవరణలో మహిళలు దీపాలు వెలిగించారు. పలువురు మహిళలు బోనాలు సమర్పించారు. పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదాలు అందజేశారు.

సోలార్ ప్లాంట్ సెక్యూరిటీకి జీతాలు చెల్లించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సెక్యూరిటీ గార్డులు, వామపక్ష నేతలు

గాలివీడు : మండలంలోని తూముకుంట గ్రామం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ పీ4, పీ5లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు తక్షణమే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ రాయచోటి నియోజక వర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సోలార పవర్ ప్లాంట్‌లో వేతనాలు చెల్లించలేదని సెక్యూరిటీ గార్డులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 38 మంది సెక్యూరిటీ గార్డులకు రెండు నెలల నుంచి జీతాలు రాలేదన్నారు. వేతనాలు చెల్లించడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెక్యూరిటీ గార్డులకు సకాలంలో వేతనాలు చెల్లించని కాంట్రాక్టు సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. తక్షణమే కాంట్రాక్టర్ స్పందించి సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముభారక్, సెక్యూరిటీ గార్డులు పుల్లయ్య, శబరీష్, నాగరాజు, హేమ కుమార్, రవీంద్ర, రమేష్ నాయక్, రమణ, సుధాకర్, నరేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చల్లంగా చూడు చౌడేశ్వరమ్మా

చౌడేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని గురువారం అమ్మవారికి భక్తులు వైభవోపేతంగా పూజలు జరిపించారు. రాజంపేట క్లస్టర్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో చౌడేశ్వరి దేవికి ఆలయాల్లో అభిషేకాలు, విశేష పూజలు, హోమాలు చేయించారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మహిళలు పెద్దసంఖ్యలో చౌడేశ్వరికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని చల్లంగా చూడమ్మా అంటూ శరణు కోరారు. ఆలయాల వద్ద ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అలానే రాత్రి అమ్మవారి ఊరేగింపులు అట్టహాసంగా జరిపారు. చెక్కభజనలు, కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి.

– సాక్షి, నెట్‌వర్క్



గాలివీడు: అలంకారంలో చౌడేశ్వరీదేవి



వీరబల్లి: అలంకరణలో చౌడేశ్వరీ అమ్మవారు



రాజంపేట టౌన్: పూజలందుకున్న వీరచౌడేశ్వరిదేవి



గాలివీడు: పెద్దసంఖ్యలో బోనాలు తీసుకెళుతున్న మహిళలు



రాజంపేట టౌన్: అన్నదానం చేస్తున్న బీజేపీ నాయకులు

ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సమస్య



పాఠశాలలో నీటి సమస్యతో ఇంటి వద్ద నుంచి తాగునీరు తెచ్చుకున్న విద్యార్థులు

సిద్దవటం : మండలంలోని తురకపల్లె గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలరోజులుగా విద్యార్థులకు తాగునీరు సమస్య ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గురువారం వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని వారు కోరారు. పాఠశాల ఉపాధ్యాయుడు అక్బర్‌బాషా మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు 10 మంది ఉన్నారన్నారు. తాగునీటి సమస్య అయితే పాఠశాలలో ఉందన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద నుంచే తాగునీరు తెచ్చుకుంటున్నారని చెప్పారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పాఠశాల కమిటీ వారికి వివరించామని ఆయన అన్నారు. ఈ విషయమై ఎంఈఓ–2 అరుణను వివరణ కోరగా గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తానని పేర్కొన్నారు.

విశ్వమానవుడు గుర్రం జాషువా

కడప సెవెన్‌రోడ్స్ : పేదరికం, అస్పృశ్యత, మూఢ ఆచారాలపై తిరుగుబాటు చేసిన విశ్వకవి గుర్రం జాషువా అని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం కడపలోని రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో గుర్రం జాషువా వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో నటులు ప్రకాశ్, దేవరశెట్టి గంగయ్య, సత్యనారాయణ, రామలింగయ్య, బాల గంగయ్య, రెడ్డెయ్య పాల్గొన్నారు.

వర్షాలు కురిపించు.. గుట్టగంగమ్మా

సంబేపల్లె : కరువు పరిస్థితులు తాండవిస్తున్న తరుణంలో మండల కేంద్రంలోని నామాలగుట్ట సమీపంలో గుట్టగంగమ్మకు గురువారం మహిళలు బోనాలు సమర్పించారు. వర్షాలు కురిపించి పాడిపంటలు సమృద్ధిగా ఇవ్వాలంటూ ప్రార్థించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు 108 మిందెల నీళ్లతో అభిషేక పూజలు జరిపి ప్రత్యేక పూజలు జరిపారు. బోనాలు సమర్పణ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



బోనాలు తీసుకెళ్తున్న సంబేపల్లె గ్రామ మహిళలు



ప్రత్యేక అలంకరణలో గుట్టగంగమ్మ



డప్పువాయిద్యాల నడుమ అమ్మవారికి 108 బిందెల నీరును తీసుకెళుతున్న భక్తులు

వీరభద్రుడికి విశేష పూజలు



పల్లకిలో ఊరేగుతున్న భద్రకాళీ సమేతుడు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామికి అమావాస్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం అమావాస్య కావడంతో ఆలయ ఈఓ డి.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యస్వామి, కృష్ణస్వామి, శేఖర్ స్వామి, రాచరాయ యోగీ స్వామి, మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో అభిషేకాల, పూజలు నిర్వహించి అందంగా అలంకరించి పల్లకిలో ఉంచి ఊరేగించారు. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.